ఈ వారం కథ

# కుక్క బ్రతుకు

డా॥ చల్లా రాధాకృష్ణశర్మ

"భౌ, భౌ.."

సింహగర్జనంలాంటి ఆ అరుపు కనక వినిపించకపోతే, గేటు తెరిచి నేను సరాసరి లోపలికి వెళ్లివుండేవాణ్ణి. ఆ తర్వాత నా పరిస్థితి ఎలా వుండేదో యేమిటో! ఆ అరుపే అంత భీకరంగావుంటే, మరి అది మీదపడితే... గ్రామ సింహమని ఎవరు పేరు పెట్టారోగాని, తగిన పేరు. ఆ బొచ్చు కుక్క వంటిదాన్ని చూసి పేరు పెట్టి వుంటారు. ఇంతకూ "కుక్కవుంది జాగ్రత్త" అనే బోర్డు గేటుకి తగిలించివుండొద్దు....

"భౌ, భౌ..."

నావేషం చూడగానే నేనెవరో కొత్త మనిషని అది యిట్టే పసిగట్టింది. అందుకే కాబోలు భయంకరంగా అరవసాగింది.

"టైగర్, టైగర్.." లోపల్నుంచి కేక వినవచ్చింది. అంతేపులికాస్తాపిల్లి అయింది! తోక ఆడించుకుంటూ అది వరండాలోకి వెళ్లి ముంగాళ్ల మీద కూర్చుంది. ఆ భంగిమలో ఎంత ముద్దుగావుందని! దాని భీకర రూపంగాని, అరుపుగాని నన్ను భయపెట్టలేదు. కుక్కను గురించి యిప్పుడెవరైనా వ్యాసం రాయమంటే, కుక్కవున్న యింట్లో కాలింగ్ బెల్ అవసరంలేదు.. ఇదే మొదటి వాక్యమవుతుంది.

నేను కలుసుకోవాలనుకున్న పరశురామయ్యగారు లోపల్నుంచి వరండాలోకి వచ్చారు. యజమానిని చూడగానే ఆ కుక్కకెంత సంతోషం. ఉత్సాహం! ఆయన మీదపడింది. "టైగర్ లోపలికి పో" అనగానే తన యజమానికేం భయం లేదనుకుని కాబోలు అది లోపలికి వెళ్ళిపోయింది. కుక్కవున్న చోట యజమాని నిర్భయంగా సంచరించవచ్చు.... ఇది నా వ్యాసంలో రెండో వాక్యం.

"రండి, రండి" అంటూ ఆయన వరండాలో ఒక కుర్చీ చూపించారు. కూర్చున్నాను. ఇప్పుడే వస్తానంటూ ఆయన లోపలికి వెళ్లి రెండు నిమిషాలలో తిరిగివచ్చి నా ముందు కూర్చున్నాడు. పెంచుతున్న కుక్కలా, ఆయన మాటా ఆకృతి గంభీరంగా వున్నాయి. షష్టిపూర్తి చేసుకున్నా దృఢందంటారు చూడండి. అలా అయింది నా పని. మానాన్నగారు షుగర్ పేషంట్, రెండు పూటలా నేను వాకింగ్ చెయ్యడం చాలా మంచిదని మా డాక్టరుగారు సలహా యిచ్చారు. ఏమిటో ...అలా చెయ్యలేకపోతున్నాను..."

ఆయన నవ్వాడు. "నేనూ షుగర్ పేషంట్ నేనండీ...కుక్కవంకతో నేను రెండువేళలా కొంత దూరమైనా నడిచి వస్తాను. లేకపోతే అశ్రద్ధ చేసేవాణ్ణేమో..." కృతజ్ఞతా పూర్వకంగా కాబోలు కుక్కవంక చూశాడు.

ఇప్పుడు నేనంటే ఆ కుక్కకి భయం తగ్గినట్టుంది. నా వద్దకు వచ్చి కూర్చుంది. నాకు మాత్రం దాన్నిచూస్తే యింకా హడలే!

"చాలా మంచిదండి. ఏమీ చెయ్యదు. కొత్త తీరిపోతే దగ్గరికి వస్తుంది. అది దగ్గరుంటే వేరే కాలక్షేపం ఏమీ అక్కర్లేదు..కాని దానికేమన్నా అపకారం చేస్తే మాత్రం చచ్చినా వూరుకోదు. మహా కసి!"

"అలాగే వుండాల్లెండి"

"మాటల్లో పడిపోయి మీరెందుకు వచ్చారో అడగడం మరిచిపోయాను. ఏమీ అనుకోకండి...'"

"మరేం లేదు..." అంటూ నేను వచ్చిన విషయం వివరంగా మనవి చేశాను. సావధానంగా విన్నాడు.

"నాకు చేతనైన సహాయం చేస్తాను. మీరు నిశ్చింతగా వుండండి.

నాకు కొండంతధైర్యం వచ్చింది. నేను వచ్చినపని చాలావరకు అయినట్టే అనిపించింది. పైకే గంభీరుడు. వెన్నలాంటి మనస్సు అనుకున్నాను. "మీరు అనుజ్ఞయిస్తే వెళ్లొస్తాను" అంటూ కుర్చీలోంచి లేచాను.

"మీకు తీరిక వున్నప్పుడల్లా వస్తూ పోతూ వుండండి.... నాకూ పొద్దుగడుస్తుంది. ఒరటరివాణ్ణి గదండీ.."

"అలాగే లెండి".

నేను గేటుదాటి వీధిలోకి వచ్చాను.

ఆయన వరండాలో నుంచునే నావైపు చూస్తున్నాడు. కాని ఆ శునకం! నా వెనకాలే గేటుదాకా వచ్చి తర్వాత లోపలికి వెళ్లిపోయింది.

వచ్చి. "మీకు హాళ్ల అబ్బాయిగారి అడ్రస్సు కావాలా?" అడిగింది.

"పూర్వం యిక్కడో కుక్క వుండాలి. ఎక్కడా కనిపించటంలేదు..."

"అదా! ఆయన బొంబాయికి వెళ్లిన తర్వాత దాన్ని చూసేవాళ్లెవరూ లేకపోయారు. ఆయనకి ఆ కుక్కంటే ప్రాణం..."

"అందుకే అడిగా, ఏమయిందా అని".

"మేము ఈ యింట్లోకి వచ్చిన కొత్తల్లో అది గేటుపక్కనే పడుకునేది. అప్పుడప్పుడు యింత పడేస్తూవుండేవాళ్లం. మేమేమో అవన్నీ తినం....అన్నం మెతుకులు తినమంటే పాపం అదెలా తింటుంది? చిక్కడం మొదలెట్టింది. చూస్తే జాలివేసేది...

"సింహంలాంటి కుక్క ....చాలినంత ఆహారంలేకపోతే మనిషైనా అంతే..."

"అవును...అప్పుడప్పుడు వరండాలోకి వచ్చి కుర్చీవంక చూసేది!"

"యజమానిపట్ల కుక్కకున్న విశ్వాసం మనకు లేదంటే నమ్మండి..."

"మీరన్నది అక్షరాలా నిజం! పరశురామయ్యగారంటే వాళ్లబ్బాయికి అంత గౌరవభావం లేదని చెప్పుకుంటారు, మా పొరుగువాళ్లు..."

ఆవిడ మాటకు అడ్డుతగిలి నేను ఇంతకూ ఆ కుక్క ఏమయిందంటారు? అని అడిగాను.

"అది వీధి కుక్కలతో తిరగడం మొదలెట్టింది. వీడ పట్టింది కాబోలు. తుంటరి పిల్లలు రాళ్లతో కొట్టసాగారు..."

పరశురామయ్యగారి వద్ద వున్నప్పుడు మహారాజులా బతికింది. అదంటే అప్పుడు చూసేసరికి కడుపు తరుక్కుపోయింది.

"బాబ్బాబు, అదుగో కనిపిస్తోందే ఆ బొచ్చుకుక్క... అది మాదే... దాన్ని విడిచి పెట్టండి. మీకు పుణ్యముంటుంది" అర్థించాను.

"లైసెన్సుచూపించండి" అన్నాడు బండివాడు అధికార స్వరంతో.

నా నోరు కట్టేసినట్టయింది.

"పిచ్చి కుక్కల్ని పట్టుకోవడం లేదంటూ మీలాంటి పెద్దమనుసులేఫిర్యాదు చేస్తారు. పట్టుకుంటే యిడిచిపెట్టమంటారు. ఎలా సచ్చేది మీతో..." అంటూ బండి తోలుకుపోయాడు.

అడుగులో అడుగువేసుకుంటూ నేను వెనక్కి తిరిగివచ్చాను. ఆరోజంతా నా మనస్సేమీ బాగాలేదు. కనకపు సింహాసనం మీద కూర్చున్న ఆ శునకం యిప్పుడెక్కడ వుందో! జీవితమంతా సేవాదృష్టితోనే గడిపింది కాబట్టి దానికి స్వర్గప్రాప్తి కలిగి వుంటుంది!

పది పదిహేనురోజులు కాలప్రవాహంలో కలిశాయి. వున్నట్టుండి ఒకరోజు రాత్రి పూట పరశురామయ్యగారు ప్రత్యక్షమయ్యారు. ఏనుగులాంటి మనిషి పీనుగులా కనిపించారు. ఆయన పెంచిన శునకంలా.

"రండి రండి. మిమ్మల్ని చూసి చాలా రోజులయింది...." పెద్ద దిక్కుని చూసిన అనుభూతి కలిగింది. ఆయన్ని భోజనం చేసి వెళ్లమని సవినయంగా కోరాను. అందుకు సమ్మతించినందుకు నేను ఏనుగెక్కినంతగా సంతోషించాను.



